
# కథ

# ఫ్రీ బర్డ్

శింగిసెట్టి సంజీవరావు



పుణ్యమూ, పురుషార్థమూ అంటూ సమయం సందర్భం చూసుకొని కూడబెట్టిన పైకంతో వయసు మళ్లిన తరువాత నానా తంటాలు పడి తీర్థయాత్రలు చేసేవారున్నారు.

"తీర్థం", "పరమార్థం" అన్న వదాలకు అర్థం తెలియని దేశ దిమ్మరులు పైకం సంపాదించుకొనేందుకు చేసే అగచాట్లే ఈ తిరుగుళ్ళు.

ఈ కుటుంబాలు పిల్లాపీచుతో దేశం మొత్తం మంచు కొండల నుండి దక్షిణాన కనిపించే సముద్రం సేతువు వరకు ఊరూరు తిరిగి పుణ్యం మూటకట్టుకోవడం సంగతెలా వున్న సాపాటుకోసం పాట్లుపడడం చూస్తూనే ఉంటాం.

ఇలాంటివే పది దేశ ద్రిమ్మరి కుటుంబాలు మా వూరొచ్చి వెదికి వెదికి త్రాగేందుకు నీరు దొరికే చోటు, మరుగు బయళ్ళకు ఉపయోగపడే ఊరుచివర దిబ్బలమధ్య పోరంబోకు స్థలంలో టెంటులు వేసుకున్నారు.

జన సంచారం లేక సుమారు చిమ్మరగా వున్న అక్కడ 'మినీ బస్తీ' వెలసిందని చెప్పవచ్చు.

పిల్లల కేరింతలు ఏడ్పులు అక్కడ కలివిడిగా వినిపించాయి.

తెల్లవారుతూనే స్నానాలు, రాళ్లకు కట్టుకున్న త్రాడుకి తడిబట్టలు వ్రేలాడదీసి కాసింత తిని ఊళ్ళోకి బైలుదేరడాలు అంతా హడావిడే.

బాలింతల చంకల్లో చంటిపిల్లలు, నడిచివచ్చే పిల్లవాడు పిల్లతో ఆడామగా ఊళ్ళోకి వెళ్ళిపోతే, వారు తిరిగివచ్చేదాకా మళ్ళా అక్కడ చిమ్మరగా కనిపించింది. ఏ కొద్దిమందో ముసలివాళ్ళు, ఒళ్ళు నలతగా వున్న యితరులు కొంతమంది గుడారాలకు కాపు వున్నారు.

బాగా చిన్నవారు వయసు మళ్ళినవారిని మినహాయిస్తే మిగతావారందరూ రాత్రుళ్ళు కిరసనూనె బుడ్డి దీపాల ముందో కరెంటు స్తంభం వెలుగులోనో రాత్రి పడుకొనేవరకు ఎవరిమట్టుకు వారు పూసలు, ముచ్చుదండలు, చిన్న అద్దాల గుడ్డ అమరికలు, మధ్యతరగతి ఇళ్ళలో ఉపయోగపడే యితర వస్తువులు తయారీల్లో నిమగ్నం అయ్యేవారే.

వీధి వీధి తిరిగి తాము తయారు చేసినవి అమ్ముకొనే అలవాటు పడిన ప్రాణులకు మా ఊళ్ళో నెల దినాలు యిట్టే గడచి పోయాయి.

ఇంక మూటముల్లె సర్దుకొని మరొక ఊరు బయలుదేరిన వారిలో రామ్‌దీన్ భార్యాపిల్లలతో మా ఊళ్ళోనే వుండిపోయేందుకు ఇష్టపడ్డాడు. మా ఊరి తెలుగులోగిలి వాడికి అచ్చి వచ్చినట్టు అనిపించిందేమో.

ఈ విధంగా దేశ ద్రిమ్మరి కుటుంబం ఏ ఒక్కటో అప్పుడప్పుడు ఆయా ఊళ్ళలో తోటివారినుండి విడిపోయి జీవనోపాధి కోసం తిరుగుడుబండ కాకుండా శాశ్వతంగా వారికి అనువైనచోటుగా భావించినప్పుడు నివాసముండడం జరిగే విషయమే.

మా ఊళ్ళో ఒక పేపరు మిల్లు, ఎన్నో ధాన్యం మిల్లులు, గాజు ఫ్యాక్టరీలు, మరింకా చిన్న పరిశ్రమలు ఉండడంతో గంతలు కట్టిన గానుగెద్దు లాంటి రాందీన్‌కి పొట్ట గడవటం కోసం చిన్నదో చిటికెదో ఒక పని దొరక్కపోదా అని నమ్మకం.

అంతకు మించి రాందీన్ కుటుంబానికి మా ఊరు తెలుగింటి లోగిళ్ల జనం పెద్దమనసు వున్నవారిలాగ కనిపించి వుండవచ్చు.

ఓ రోజు వేకువన ఓ దృశ్యం టెంటు బయటకు వచ్చిన రాందీన్ కంటబడింది.

పెద్దచెట్టు మ్రానుని తన వాడిముక్కుతోపొడుస్తూ ఒక వడ్రంగి పిట్ట అంత శ్రమలో కూడా ఆనందంగా కనిపించింది. మధ్య మధ్యలో ప్రక్కలకు చూస్తూ.

"ఓహో వడ్రంగిపిట్ట చెట్టు తొర్ర చేసుకొని అందులో వుండేందుకులా వుంది" - రాందీన్ ఊహించాడు.

"ఎంత పిట్టకైనా, చెట్టు చెట్టుకి ఎగిరేదయినా, పొద్దుపోతే తన గూటికి చేరాలిగా" రాందీన్ ఆలోచనలో పడ్డాడు.

"పొదిగిన గుడ్లు ఎదగాలంటే పిట్ట గంట గంటకీ దాని కూనలకోసం ముక్కున కరచి తిండి తెచ్చి పెట్టాలిగా" రాందీన్ స్వగతం సాగింది.

"మనముంటున్న టెంటు చినిగి పోవచ్చింది. ముందుకి వర్షాలిక్కడ ఎడతెరిపి లేకుండా పడతాయంట" రాందీన్ పెళ్ళాం క్రితం రాత్రి చెప్పాలనుకొన్నది ఇప్పుడు వచ్చి చెప్పింది, కొయ్యలా నిల్చున్న భర్తతో.

"అదే నేను ఆలోచిస్తున్నాను. ఆ వడ్రంగి పిట్టను చూసేవా. ఆ పనిలోనే వుంది. మనకూ కావాలిగా ఇల్లు" రాందీన్ అన్నాడు.

రాందీన్ మనస్సులో ఆ దృశ్యం నాటుకుంది భార్య మాటలకు ఇనుమడించి.

వాడు టెంటు వేసిన సర్కారు స్థలం ఖాళీగా పడి వుంది. ఎన్నాళ్ల నుండో గులకరాళ్ళు, ఎర్రమట్టితో నిండి.

దూరంగా పొలాల్లో వరినాట్లు ఎప్పటినుండో వేయించడం మానేసిన భూకామందులు ఆ స్థలాన్ని ఇళ్ళకోసం ప్లాట్లుగా చేసి అమ్మిన ఒక దాంట్లో బిల్డింగ్ కోసం పునాది త్రవ్వకం మొదలైంది, కొన్న వారి బిల్డరు చేత కాబోలు.

రాందీన్ వున్నచోటనే చిన్నగా పునాది మీద మట్టి ఇటుకల గోడ లేపితే ధోఖా ఏమీ వుండదనుకున్నాడు.

ఏం మేడా మిద్దె కట్టాలా, మేస్త్రీ కూలీల కోసం రాందీన్ తాపత్రయం పడేందుకు.

ఊళ్ళో ఒక పాత ఇల్లు పడగొట్టి అక్కడ క్రొత్తగా పిల్లర్లు వేస్తున్న వారి దగ్గరనుండి ముందు గోడలు ఏ మాత్రం మంచి ఇటుకల్నీ, ముందు పునాది రాయి రప్ప దూరంగా పారేయ్యాల్సిందే గనుక రాందీన్ అడిగి తెచ్చుకున్నాడు.

రాందీన్ అనుకొన్నట్లుగా వాడి భార్యతో కలసి తమ టెంటు ప్రక్కనే పునాది త్రవ్వకం ఆరంభించాడు. ఆ మరుచటి దినం వుదయాన, వారి బిడ్డ బుడతడు ఉడుత సాయం పడుతుంటె.

మధ్యాహ్నం కూడు తినేందుకు ఆటవిడుపు తరువాత సాయంకాలానికి ఒక గది పునాది త్రవ్వకం పూర్తి కావస్తుంటే రాందీన్ దృష్టి మళ్ళా ఎదురుగా చెట్టుమీదపడింది.

వడ్రంగి పిట్టపని ముగించుకొని అటు ఇటూ ముక్కూ కళ్ళూ త్రిప్పుతూ పరిశీలనగా చూస్తోంది.

చీకటి పడబోతుండగా అటుగా వచ్చిన జీపొకటి ముందుకి దూసుకుపోయేదల్లా రివర్సు గేరులో రాందీన్ దగ్గరే వచ్చి ఆగింది.

సముద్రం ఒడ్డున దూరాన పయనిస్తున్న ఓడల కోసం అన్నట్టు జీప్ హెడ్ పైనే అందుబాటులో ఏ దుండగీడు కోసమో, మినీ లైట్ హౌస్ గమనించిన రాందీన్ గతుక్కు మన్నాడు.

ఇన్‌స్పెక్టర్ రివాల్వర్ వున్న పోకెట్ బటన్ తడుము కుంటూ లాఠీతో జీప్ ముందు సీటులోంచి

(తరువాయి భాగము 49 వ పేజీలో)

**నా** పెళ్ళినాటికి తులం బంగారం ఎనభై రూ॥లు ఉండేది. అని చెప్పుకొనే పెద్ద వాళ్ళు ప్రతీ ఇంట్లోనూ చూస్తుంటాం. ఇప్పుడది ఏడువేల దగ్గర్లో ఉంది. ద్రవ్యోల్బణం అంటే ధరలు పెరగటం అనేది ఇప్పుడు క్రొత్తగా పుట్టింది కాదు. ధరల పెరుగుదల అప్పుడుః ఉండేది. అయితే ఓ పద్ధతి ప్రకారం... పెరుగుదల నెమ్మదిగా ఉండేది.

1973 ప్రాంతంలో అరబ్ దేశాలలో, సంక్షోభం ఏర్పడి నప్పటి నుంచి పెట్రోలు ధరలో పెను మార్పులు చేసుకోవటం ప్రారంభమయ్యింది. వస్తువుల రవాణా వ్యయం పెరగటంతో మిగతా సరుకుల ధరలు పెరుగసాగాయి. ఆ ధరల పెరుగు దల సమస్య మరికొన్ని కారణాల వలన మరింత జటిలమవుతూ వచ్చింది. ఆ కారణాలలో ప్రధాన మైనవి;

1. ఎవరికివారుగా సమిష్ఠి కుటుంబాల విచ్ఛిన్నం.
2. చదువుకోవడానికి బదులుగా చదువు 'కొనడం'.
3. ఆడంబరాలు : పిల్లలకు మొదటి సం॥ పుట్టిన రోజు వేడుక నుండి 'పెళ్ళి' దాకా ఇంకా ఆ తరువాత వచ్చే సందర్భాలకు పెట్టే ఖర్చులను తలచుకోండి.. గతంలో ప్రతీ సం॥ పుట్టినరోజు వేడుకలు జరిపే వారా? జరపొద్దు... అనడం లేదు... వేడుకలు, సరదాలు తీరాల్సిందే. చదువులలో పోటి అర్థవంతం ఆడంబరాలలో పోటీ అనర్థం. శుభలేఖల ప్రయోజ నం... చాలా పరిమితం. "ఎవరి వేడుక, ఎక్కడ" అనే విషయాన్ని ఎంతో ఖర్చుపెట్టి తెలపడం ఎంత వరకు సబబు. విందుల, మందుల గురించి చెప్ప కుంటే మేలు.
4. కమ్యూనికేషన్స్... "మహారాజశ్రీ నాన్నగారికి నమస్కరించి వ్రాయునది... నేను ఫలానా తేదీన వస్తు న్నాను" అనే విషయాన్ని పదిపైసలు కార్డుమీద వ్రాసి పోస్ట్ చేస్తే చాలు అప్పట్లో రాకపోకల సమాచారం తెలపడానికి; ఆ విషయం తెలుప డానికి, నిర్ధారించుకోవడానికి అటునుంచి, ఇటునించి పది ఫోన్ కాల్స్ ఇప్పుడు. ఆ తరువాత రైలు ఎక్కే ముందు, మధ్యలో, స్టేషన్‌లో దిగి ఆటో ఎక్కుతున్న ప్పుడు... ప్రయాణం టిక్కెట్ కన్నా ఫోన్ బిల్లే ఎక్కువ అవుతోంది. సమాచార రంగంలో విప్లవం మాట అటుంచితే విస్తరిస్తున్న కమ్యూని కేషన్స్ నెట్‌వర్క్ ఖర్చులను విపరీతంగా పెంచేస్తోంది. గుమ్మం దాటి బయటకు వెళ్ళిన వ్యక్తి తిరిగి లోనికి వచ్చేవరకు బెంగగా ఉంటున్న రోజులివి. ఆప్తుల క్షేమ సమా చారం కొరకు ఆదుర్దా పడటం సమంజసమే.. కాని అయినదానికి కానిదానికి సెల్‌ఫోన్‌ల వినియోగం ఎక్కువవుతోంది. ప్రతి వ్యక్తి తాను చేసిన, తనకు వచ్చిన కాల్స్‌ను సమీక్షించు కొంటే అనవసరపు కాల్స్ ఎంత ఎక్కువగా ఉన్నాయో తెలుస్తుంది. ఇదివరకు రైలు ఎక్కించే టప్పుడు వెళ్ళగానే ఉత్తరం వ్రాయమ్మా అనేవాడు కూతురిని పిల్లలతో పంపిస్తూ ఓ తండ్రి... ఆవిడగారు గమ్యం చేరుకొని తీరిక చేసుకొని రెండు మూడు రోజుల తరువాత ఉత్తరం వ్రాయడం.., అది పోస్ట్ చెయ్యడం. చేరడానికి ఓ రెండు మూడు రోజులు..., అంటే పిల్లలు క్షేమంగా చేరారన్న విషయం తెలిసేసరికి వారం రోజులపైగా పట్టేది. ఇప్పుడు సెల్‌ఫోన్స్‌లో 'రన్నింగ్ కామెంటరీ' వింటున్నా దిగులే... అంతాఅనిశ్చితే. అయినా సరే ఫోన్ల విషయంలో జాగ్రత్తపడితే వేలలో పొదుపు చెయ్యొచ్చు ఎన్నో

*(44 వ పేజీ తరువాయి)*

## ఫ్రీ బర్డ్

దిగి సరాసరి రాందీన్ దగ్గరకు వచ్చాడు.

పరిస్థితి అర్థమయ్యే లోపలే జీప్ వెనుక సీట్లోంచి దిగివచ్చిన కానిస్టేబుల్ ఇన్‌స్పెక్టర్ ఆదేశాన్ని మన్నించి రాందీన్ చేతులకు బేడీలు వేయడం జరిగిపోయింది, సర్కారు జమీన్ని కబ్జా చేసిన దోషారోపణతో.

రాందీన్ చేసేది లేక పోలీస్ జీప్ వెనకాల ఎక్కుతుంటే వాడి భార్యా, కొడుకు బిక్కచొచ్చి చూస్తూ వుండిపోయారు.

కోపంతో అన్నట్టు పోలీస్ డ్రైవర్ గట్టిగా ఏక్సలేటర్ నొక్కిన ఇంజన్ శబ్దానికి, ఎదురు చెట్టుమీద చేసుకున్న తొర్రకాడ వండ్రంగి పిట్ట బెదిరి ఎగిరిపోయింది. ఫ్రీ బర్డ్?! ★